RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి175 పేజీలు 04బుధవారం10 డిసెంబర్2025

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్..

మన సాక్షి గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు తీవ్ర అంతరాయానికి గురవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇండిగో కార్యకలాపాలు వరుసగా దెబ్బతింటుండటంతో కేంద్రం అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించింది.సమావేశంలో మొత్తం 10 శాతం సర్వీసులను తగ్గించుకోవాలని ఇండిగో సంస్థకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది




## ఉచిత బస్సు రెండేళ్లు...

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. మహాలక్ష్మీ పథకంతో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బందికి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. 'డిసెంబర్ 9, 2023న తెలంగాణ అక్కా చెల్లెలకు మహాలక్ష్మీ పథకంతో ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించింది' అని గుర్తుచేశారు.నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఇప్పటివరకు 251 కోట్ల మంది మహిళలు రూ.8,459 కోట్ల విలువైన ప్రయాణం చేశారు' అని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.




## ఫ్యూచర్ సిటీతో 13లక్షల ఉద్యోగాలు



మన సాక్షి గొంతుక డెస్క్ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో 13లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. ఈ నగరం 13,500 ఎకరాల్లో, 9 లక్షల జనాభాకు ఆవాసంగా మారబోతుందని,ఆరు అర్బన్ జిల్లాలుగా ఏర్పాటు కాబోతుందన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో మంగళవారం 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను శ్రీధర్ బాబు వివరించారు





## రోడ్లపైకి కొత్త ఎలక్ట్రిక్ బస్సు సేవలు


మన సాక్షి గొంతుక డెస్క్ నగరంలో కొత్త ఎలక్ట్రిక్ బస్సులను మరికొన్ని అందుబాటులోకి తీసుకొస్తుంది. సిటీ బస్సుల్లో రద్దీ ఎక్కువ కావడం, ప్రయాణికులు అసౌకర్యాన్ని గురవుతున్న క్రమంలో పర్యావరణరహిత 65 ఎలక్ట్రిక్ బస్సులను కొత్తగా రోడ్లపైకి తీసుకురానుంది.బుధవారం ఈ బస్సులను రాణిగంజ్ డిపోలో ఆర్టీసీ అధికారులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు పాల్గొననున్నారు. ఈ బస్సులను ఈవీట్రాన్స్ అనే సంస్థ ఆపరేట్ చేయనుంది

## ఏపీలో రేషన్‌కార్డుదారులకు బిగ్ అలర్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రభుత్వం రేషన్ కార్డులు, రేషన్ పంపిణీలో నూతన సంస్కరణలు ప్రవేశపెడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తోంది.క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ రేషన్ కార్డులను ఉచితంగా గత కొద్ది నెలల నుంచి పంపిణీ చేస్తోంది. అయితే కొంతమంది ఈ కార్డులను ఇంకా తీసుకోలేదు. ఆగస్టు నుంచి కార్డులను ఏపీ ప్రభుత్వం ఇస్తుండగా.. ఇప్పటికీ చాలామంది తీసుకోలేదు. కేవలం వృద్ధులు, వికలాంగులకు మాత్రమే రేషన్ డీలర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటికెళ్లి ఇస్తున్నారు.



## అందరికీ సొంతిల్లు ప్రభుత్వ లక్ష్యం





మన సాక్షి గొంతుక డెస్క్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలుస్తాయని మంత్రి పొంగులేటి విశ్వాసం వ్యక్తం చేశారు.రాష్ట్రం లో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రితెలిపారు. అంతే కాకుండా మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు. అయినా కూడా రాష్ట్రంలో గృహాల డిమాండ్ మరియు సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పథకాలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ- 2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్నిరూపొందిస్తున్నామని ప్రకటిం చారు

# ఐక్య ఉద్యమాల ద్వారానే రాజ్యాధికారం సాధిద్దాం ధనుంజయ నాయుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 9 హైదరాబాద్ ఐక్య ఉద్యమాల ద్వారానే బీసీలు రాజ్యాధికారం సాదించుకోవచ్చని అందుకు వడివడిగా అడుగులు వేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు వ్యాఖ్యానించారు.మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలను అణగదొక్కెందుకు పాలకుల చేస్తున్న ప్రయత్నాలకు బీసీలు చైతన్యవంతమై తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైన ఈ తరణం అత్యంత కీలకమని, బీసీలు ఐక్యం అయినందువల్లనే ఇటీవల జరిగిన జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి ఘనవిజయ సాధించారని అగ్రవర్ణాల అభ్యర్థులు మట్టిలో కలిసిపోయారని ఆయన గుర్తు చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ రాకుండా బిజెపి పార్టీ అడ్డుకున్నదని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు యావత్ దేశంలో బిజెపి కూడా డిపాజిట్లు రాని గతి పట్టించాల్సిన గురుతర బాధ్యత బీసీలపై ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పొదిల వెంకట్ ఎన్నిక ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పొదిల వెంకట్ ఎన్నికయ్యారు కూడా ఈ సందర్భంగా పొదిల వెంకట్ మాట్లాడుతూ బీసీ ఉద్యమంలో తన వంతు పాత్ర సమర్ధవంతంగా పోషిస్తామని బీసీ ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకు జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబుకు జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య కు జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను కు జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ కు మరియు బత్తిని శ్రీనివాస గౌడ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# శాంతియుత ఎన్నికల కోసం పోలీసుల కవాతు

## చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు – మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరిక



మన సాక్షి గొంతుక న్యూస్ : మందమరి :రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, ఈ రోజు మందమర్రి సర్కిల్ పరిధిలో విస్తృత ఫ్లాగ్ మార్చ్ (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు.మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో, సర్కిల్‌లోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట్ %ు% దేవాపూర్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ కలిసి మొత్తం 50 మంది పోలీస్ సిబ్బంది ఈ కవాతులో పాల్గొన్నారు. ముఖ్యంగా డిసెంబర్ 17న జరగబోయే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, మందమర్రి సర్కిల్ పరిధిలోని చిర్రకుంట,పులిమడుగు, గుడిపెల్లి వెంకటాపుర్ గ్రామలలో ఈ ఫ్లాగ్ మార్చ్ ను విజయవంతంగా పూర్తి చేశారు ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, పూర్తి స్వేచ్ఛతో, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ అందరితో కలిసి కట్టుబడి ఉంది అని భరోసా ఇచ్చారు ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఆయన గట్టిగా హెచ్చరించారు. ముఖ్యంగా, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి, అశాంతి సృష్టించే చర్యలు లేదా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు పంపిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు పోలీస్ శాఖ శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, ప్రజలు సహకరించి ఈ ప్రజాస్వామ్య ప్రక్రియను సఫలీకృతం చేయాలని ఆయన కోరారు ఈ ఫ్లాగ్ మార్చ్ లో మందమర్రి సర్కిల్ ఎస్సైలు సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి తో కలిసి కేటీఆర్ అరెస్ట్ కు కవిత మాస్టర్ ప్లాన్.. మాధవరం కృష్ణారావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 9 హైదరాబాద్ కూకట్ పల్లి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనం బాట లో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై కృష్ణారావు తీవ్రంగా స్పందించారు నీలాంటి కుక్కలను మస్తు చూసినా నువ్వు వస్తున్నావంటే భయపడతారా ఇకనైనా జనం కోసం పని చెయ్ హరీష్ రావును పార్టీ నుండి వెళ్లగొట్టి కేటీఆర్ అరెస్టుకు రేవంత్ రెడ్డితో కలిసి ప్లాన్ చేసావ్ ఆ విషయం ప్రజలకు తెలుసని నీ భర్త తెలంగాణలో భూములు కబ్జాలు చేస్తున్నాడు హైదరాబాద్ ఎమ్మెల్యేలపై మాట్లాడే నైతిక అర్హత నీకు గాని నీ భర్తకు గాని లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మంచి కుటుంబంలో పుట్టి కెసిఆర్ మరియు పార్టీ పరువు తీస్తున్నావని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నన్ను కబ్జాలు చేస్తున్నావని అసత్య ఆరోపణలు చేసిన నీవు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. కెసిఆర్ మీద ఉన్న అభిమానంతో ఒక మహిళవని గౌరవంతో పార్టీ నుంచి విడిపోయిన మీ ఫోటోలు ఉంచామని నిన్నటి వ్యాఖ్యలతో ఫోటో తొలగించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశం కొనసాగుతుండగా కృష్ణారావు కార్యాలయంలోని ఉన్న బ్యానర్ పై ఎమ్మెల్సీ కవిత ఫోటో తొలగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ లో ఇందిరమ్మ చీరలో మంత్రి సురేఖ...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 9 హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో రెండో రోజు జరుగుతున్న గ్లోబల్ సమీట్ లో మంత్రి కొండ సురేఖ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సదస్సుకు సురేఖ ఇందిరమ్మ చీరలో హాజరయ్యారు. వివిధ దేశాల నుండి హాజరైన ప్రత్యేక ఆహ్వానితుల మధ్య ఇందిరమ్మ చీరలో సురేఖ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ఇందిరమ్మ చీరలో రాగా డ్వాక్రా మహిళలకు కోటి చీరలు ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే మహిళా ప్రతినిధులు అధికారులు కూడా ఈ చీరలు ధరించాలని ప్రారంభోత్సవం ప్రారంభోత్సవం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విషయం దృష్టిలో ఉంచుకొని సురేఖ ఈ చీరతో హాజరయ్యారని తెలుస్తుంది.

# ప్రజా సమస్యల పట్ల పోరాటం చేయటం మరచి విజయ్ దివస్ లా... ఎమ్మెల్సీ కవిత



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 9 హైదరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ పై జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ విజయ్ దివస్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆమె సంచలన ట్వీట్ చేశారు. అధికారం కోల్పోయాక దీక్ష దివస్ లు విజయ దివస్ లు చేయడం సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు. ప్రజల సమస్యల పట్ల స్పందించి ప్రభుత్వంతో కొట్లాడడం మరచి దివస్ ల పేరిట కాలయాపన చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. ఇది ఉద్యమాల గడ్డ అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆమె అన్నారు.పార్టీ నుంచి బయటికి వచ్చాక బిఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత తరచూ విమర్శలు చేయడం పట్టి చూస్తే కవిత కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# జిడికె వన్ ఇంక్లైన్ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలను తొలగించండి.





గోదావరిఖని పట్టణ మన సాక్షి గొంతుకమున్సిపల్ కార్పొరేషన్ ఏరియా.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రోడ్డు మూల మలుపుల వద్ద ఉన్న బొగ్గు కుప్పల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే ఇట్టి రోడ్డు ప్రక్కన ఉన్న బొగ్గు కుప్పలను తొలగించేందుకు అర్జీ వన్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి రోడ్డు మీదుగా జనగామ, సుందిల్ల, ముస్త్యాల గ్రామాలకు చెందిన ప్రజలు, వాహన దారులు నిత్యం తమ అవసరాల నిమిత్తం గోదావరిఖని కి వెళుతుంటారని, అదేవిధంగా సింగరేణి ఉద్యోగులు గోదావరిఖని నుంచి వివిధ గనులకు విధులకు హాజరు కావడానికి ఈ రోడ్డు నుంచి వెళ్తారని ఆయన తెలిపారు. ఈ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలను పోయడం వల్ల లారీలు వెళ్ళడం వల్ల దుమ్ము ధూళి తో వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. బొగ్గు కుప్పల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున యాజమాన్యం స్పందించి అక్కడ నుంచి వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రోడ్డు పై దుమ్ము ధూళి లేవకుండా వాటర్ ట్యాంక్ తో నీటిని స్ప్రే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




# సిద్ధారం గ్రామంలో,ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న, కాంగ్రెస్ నాయకులు.

సత్తుపల్లి డిసెంబర్ 9,ప్రజాగొంతుక న్యూస్ :రాజకీయ గురువుల ఆశీస్సులతోనే పోటీ.గెలిపిస్తే రుణం తీర్చుకుంటా. కాంగ్రెస్ బలపరిచిన, సర్పంచ్ అభ్యర్థి. తోటకూరి లక్ష్మణరావు.సత్తుపల్లి మండలం. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయతోనే,సిద్దారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తో, రాజకీయంగా అడుగులు వేశానని. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి. తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్, ఆశీస్సులతోనే . కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ అభ్యర్థి తోటకూరి లక్ష్మణరావు,అన్నారు.ఈ సందర్భంగా, మాట్లాడుతూ, కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో సుమారు పది లక్షల గ్రాంటును తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని . 70 లక్షల గ్రాంటు తీసుకొచ్చి సుమారు గ్రామంలో అన్ని సిసి రోడ్డులుగా మార్చాము గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు తీసుకొచ్చాము.ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీర ల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే, గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ దయ ఉన్నంతవరకు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని .ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు , తదితరులు హాజరయ్యారు.



# గర్భిణీలకు బాలింతలకు వరంగా అమ్మఒడి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేనేజర్ యశోద ఎల్లయ్య సందర్శించారు.అనంతరం వైద్య సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణులకు బాలింతలకు వరముగా అమ్మ ఒడి 102 వాహనం మాతా శిశు మరణాలు తగ్గించడమే అమ్మఒడి ముఖ్య ఉద్దేశం జిల్లావ్యాప్తంగా ఆరు వాహనాలు ద్వారా సేవలు వైద్య పరీక్షల అనంతరం సురక్షితంగా ఇంటి వద్దకు చేరుస్తూ, గర్భిణులకు బాలింత మహిళలకు వరంగా అమ్మ ఒడి వాహనాలు పనిచేస్తున్నాయి జిల్లావ్యాప్తంగా ఆరు వాహనాలు సేవలందిస్తున్నాయి గర్భిణీలకు ఇంటి వద్ద నుండి ఆసుపత్రి వెళ్లి వైద్య పరీక్షలు చికిత్స అనంతరం వారి గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చడమే అమ్మ ఒడి ముఖ్య ఉద్దేశతో ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టింది మాతా శిశు ఆరోగ్య కేంద్రం తో సహా వివిధ కమ్యూనిటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలు అందిస్తున్నారు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసాదం అయ్యేంతవరకు ప్రతినెల వారి ఇంటి వద్ద నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షలు చేయించడం వైద్య పరీక్షల అనంతరం గర్భిణీ ఇంటి వద్ద సురక్షితంగా వారిని దింపడం అలాగే ప్రస్తుతం అయ్యాక తల్లి బిడ్డను క్షేమంగా వారి ఇంటికి చేర్చడం పుట్టిన బిడ్డకు వివిధ నెలలలో ఇచ్చే టీకాల కొరకు ఆసుపత్రికి తీసుకెళ్లడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతో ఆసరుగా చేస్తుందని ఇంకా మెరుగైన సేవలు అందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మండల ప్రాథమిక ఆరోగ్య అధికారి 102 వాహన పైలట్ జుంజుపల్లి అరుణ్ ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరు లు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ మల్లాపూర్ వద్దమణిక్ చంద్‌రోడ్ షాహి ఎక్స్పోర్ట్ వర్కర్స్ నాయమైనడిమాండ్‌విధులబహిష్కరించి



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక కార్యక్రమాలకు ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆర్థిక పోరాటల కార్యరూపం తీసుకున్న కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలియజేస్తూ కార్మికులకు ప్రభుత్వ నిర్ణయించిన జీవో ప్రకారం . వేతనాలు . ఇవ్వకుండా. అతిగా పని భారం మోపుతు . ప్రశ్నించిన కార్మికులను ఉద్యోగం నుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న . కార్మికుల శ్రమదోపిడి చేస్తూ అధిక లాభాలను గడిస్తూ న .షాహి ఎక్స్ పోర్ట్ యాజమాన్యం పై కార్మిక శాఖ ఉన్నతధికారులు తక్షణమే. వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని- ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది.షాహి ఎక్స్ పోర్ట్ కార్మికులు. పెరిగిన జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని . ఉద్యోగ భద్రత కల్పించాలని . ప్రతి నెల వేతనాలు నిర్ణయించిన సమయానికి ఇవ్వాలని. అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని. కాంట్రాక్ట్ కార్మికులను. పర్మినెంట్ చేయాలని షా హి ఎక్స్ పోర్ట్ కార్మికులు చేస్తున్న ఆర్థిక ఉద్యమ పోరాటానికి. ప్రజలు- ప్రజాస్వామ్యవాదులు, పార్టీలకు -అతీతంగా . అన్ని కార్మిక సంఘాల నాయకులు మద్దతు ప్రకటించాలని షాహి ఎక్స్ పోర్ట్ కార్మికులు . ఐక్యంగా. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాటాన్ని కొనసాగించాలని. (ఏ ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ. అధ్యక్షులు. వై మల్లేష్. వర్కింగ్ ప్రెసిడెంట్. టి రత్నకుమార్. నాయకులు. యాకయ్య. రాము. వెంకటేశ్వర్లు షాహి. ఎక్స్ పోర్ట్ కార్మికులు రెండు రోజుల నుండి చేస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేస్తూ కార్మిక వర్గానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది

### మాజీ సీఎం కేసీఆర్ ఆమరణ దీక్ష చేసి రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడ్డ రోజు

# విజయ్ దివాస్: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి): సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు గడిచిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివప్రకాష్ అన్నారు. విజయ్ దివాస్ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ లో రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభాత్ నగర్ లో ఉద్యమకారులు, స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడిన రోజు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ త్రివేది, సీనియర్ నాయకులు సుధాకర్ రావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, తెలంగాణ తల్లి విగ్రహ దాత బాలరాజు, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, సంతోష్ కుమార్, తోట శ్రీను, రమణారెడ్డి, దేవేందర్, ఇందర్, సాయి శివ, వెంకట్, గానీ, మహేష్, ఆసిఫ్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.



# పేద బిడ్డ కు వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత.

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకమంగళవారం మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థికంగా సాయం కోసం ఎదురుచూస్తున్న ఒక దళిత బిడ్డ సౌజన్య కు కాలేజీ ఫీ కోసం లక్ష యాభై వేల రూపాయలు (1,50,000/-) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్య కి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొనడం జరిగింది.



# ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని

జగిత్యాల జిల్లా డిసెంబర్ 9 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండడంతో అన్ని నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని రాఘవపట్నం ,గుంజపడుగు, వెలుగుమట్ల ,చందోలి, దమ్మన్నపేట, శ్రీరాములపల్లి గ్రామాలలో పర్యటించి ప్రజలకు ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అలాగే ఎన్నికల సమయంలో వాట్సఅప్ లో గాని, ఇతర సోషల్ మీడియా లో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదు. రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదు అనిఅన్ని వాట్స్ అప్ గ్రూప్ లు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయి. ఓటర్స్ అందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎన్నికల నియామవలి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు



# మొబైల్ ఎక్స్రే మిషన్ ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ దవాఖానాలో పి హెచ్ సి టీ బి నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇందులో భాగంగా మొబైల్ ఎక్రే మిషన్ ప్రారంభించారు, ప్రభుత్వ దవాఖానాలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో అన్ని సౌకర్యాలు కార్యక్రమంలో, డాక్టర్ మల్లికార్జున్ రావు, ప్రారంభించారు,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కమల్ హాసన్, ఎం సి హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శ్రీ తేజ మండల వైద్యాధికారి డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న కృష్ణ ,సి హెచ్ సి సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్,పాల్గొన్నారు. అనంతరం హాస్పిటల్లో జరిగే నేషనల్ హెల్త్ ప్రోగ్రాం గురించి చర్చించారు 85 మందికి ఎక్స్రేలు తీశారు, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ రామానుజ చారి అన్నాంబిక అరుణ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, పాల్గొన్నారు,

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



బండ నగారం సర్పంచ్ అభ్యర్థి ఇజ్జగిరి రాములు మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బండనగారం గ్రామ ప్రజలారా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనగారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇజ్జగిరి రాములు అన్నారు, ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను వింటూ, గ్రామంలో డ్రైనేజీ రోడ్లు వీధిలైట్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామంలోనే ఉంటూ సమస్య ఏదైనా నేనున్నానంటూ ప్రజలకు భరోసా నిస్తూ గ్రామంలో కోతుల సమస్యను కూడా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు..

# ఆదరించండి అభివృద్ధిచేసి చూపిస్తా

### ఉంగరం గుర్తుకుమీ అమూల్యమైన ఓటువేసి నన్ను గెలిపించండి



మన సాక్షి గొంతుక న్యూస్ : నర్వాయిపేట : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నేన్నెలా మండలం లోని నర్వాయిపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి కూన్సత్ నారాయణ స్థానికుడిగా మంచి పట్టు ఉన్న వ్యక్తి అలాగే ఊరి యొక్క సమస్యలన్నీ కూడా తెలిసిన వ్యక్తి ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పేరుపేరునా పిలిచే వ్యక్తి అలాంటి వ్యక్తి నర్వాయిపేట సర్పంచిగా గెలిస్తే నర్వాయిపేట గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది అని అక్కడి ప్రజలు ఆకాంక్ష సొంత ఊరును అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో నర్వాయిపేట గ్రామపంచాయతీ లొ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా కూన్సత్ నారాయణ పోటీ చేస్తున్నారు అతను మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని నేను పుట్టిన ఊరికి ఏదైనా మంచి చేయాలనీ కోరికతో మీ ముందుకు వస్తున్నానని నా యొక్క లక్ష్యం నా ఉరి అభివృద్ధి దయచేసి నన్ను మీ యొక్క కుటుంబ సభ్యుడిగా భావిస్తూ నర్వాయిపేట గ్రామ ప్రజలు అందరు కూడా నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశిస్తున్నా అని అన్నారు నార్వాయిపేట గ్రామ ప్రజలు అందరూ కూడా మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజారిటి ఓట్లతో గెలిపించగలరని ఆయన కోరారు

# గాంధీ భవన్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలుపాల్గొన్న శ్రీజ్యోతి బీమ్ భరత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏఐసీసీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేకులు కట్ చేసి, కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం, రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ జన్మ దినం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


# దొంగ తనానికి పాల్పడ్డ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కొమురవెల్లి పోలీసులు




మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (10 డిసెంబర్ 2025: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామంలో 29 నవంబర్ 2025 తేదీన జరిగిన చోరీ స్నాచింగ్ కేసు (క్రైమ్ నం:152/2025) ను కొమురవెల్లి పోలీస్ అధికారులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్టు చేశారు. కొమురవెల్లిలో ఒక మహిళపై స్నాచింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన పై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణను ప్రారంభించారు. విచారణలో భాగంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, ఆధారాలను సేకరిస్తూ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నమ్మకమైన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడు తిగుళ్ల రాజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా, జ్యూడిషియల్ రిమాండ్‌లోకి పంపించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నట్లు ఎస్ హెచ్ఓ తెలిపారు.

# కొమురవెల్లి మల్లన్న దేవాలయానికి

### జిరాక్స్ మెషిన్ ని బహుకరించిన టిజిబిబ్యాంకు కొమురవెల్లిబ్రాంచ్ సిబ్బంది



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (10 డిసెంబర్ 2025): **కొమురవెల్లి దేవాలయమునకు తేదీ 09 డిసెంబర్ 2025 మంగలవారం రోజున తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొమురవెల్లి శాఖ వారు 95 వేల రూపాయలు విలువ గల జిరాక్స్ మిషన్ ని బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టంకశాల వెంకటేష్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు చంద్రశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ సుధాకర్, రీజినల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, ఆర్ఓ సిబ్బంది కిరణ్, రాజేష్ కొమురవెల్లి శాఖ మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్, పృథ్వి, మహేష్ పాల్గొన్నారు.**

# గ్రామాభివృద్ధికి నిరంతర కృషి కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):మీ వాడిని... మీలో ఒక్కడిని... మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని మహాలింగపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి చేకూర్త కిష్టారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లి గ్రామ మాజీ సర్పంచ్ గా, తాను మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గా పనిచేశానని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేయడంతో పాటు, డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులను గ్రామానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో ప్రతి ఇంటి సమస్యనా సమస్య దిశగా కృషిచే స్తానన్నారు. మీ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.

# గాదిర్యాల్‌లో ఎన్నికల హీట్ గ్రామ ప్రజలతో నేరుగా మమేకమైన ఎమ్మెల్యే



మన సాక్షి గోంతుక// మహమ్మదాబాద్: సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామం రాజకీయంగా కదిలింది. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మంగళవారం గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారం కేవలం సభలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినే కార్యక్రమంగా మారింది.గ్రామ వీధుల్లో తిరుగుతూ యువత, మహిళలు, వృద్ధులతో మాట్లాడిన ఆయన గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రహదారి వంటి మౌలిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల పాలనలో ప్రజలే భాగస్వాములుగా ఉండాలని, గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.పార్టీలకతీతంగా గ్రామ శ్రేయస్సే లక్ష్యంగా పని చేసే నాయకులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధిని వేగంగా కొనసాగించాలంటే అనుభవం, నిబద్ధత ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులే గ్రామానికి మంచిని చేయగలరని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో రాజకీయ ఉత్సాహం నెలకొంది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువకులు ప్రచారంలో పాల్గొనగా, గాదిర్యాల్ గ్రామం ఎన్నికల కేంద్రంగా మారింది. గ్రామ ప్రజలు తమ సమస్యలు, ఆశలు ఎమ్మెల్యేతో పంచుకోవడంతో కార్యక్రమం ప్రజాస్వామ్య పండుగలా సాగింది.

# గ్రామ అభివృద్ధే అసలైన గ్యారెంటీ నంచర్ల, గాదిర్యాల్‌లో రాజకీయ చర్చ



మన సాక్షి గోంతుక న్యూస్ //మహమ్మదాబాద్:గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు అనే అంశాలు ప్రస్తుతం గ్రామ రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారాయి. మండల పరిధిలోని నంచర్ల, గాదిర్యాల్ గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ప్రచారం రాజకీయంగా తీవ్రమైంది.పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు విషయమే ప్రజల ముందున్న అసలు ప్రశ్నగా మారిందన్నారు. “ఆరు గ్యారెంటీలు” అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే ప్రజలకు కనబడే స్థాయిలో పథకాల అమలు జరగడం లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వంపై ప్రత్యక్ష ఆరోపణలతో పాటు గ్రామ స్థాయి సమస్యలపైనా ఆయన దృష్టి సారించారు. తాగునీటి కొరత, సీసీ రోడ్ల నిర్మాణం ఆలస్యం, డ్రైనేజ్ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం వల్ల గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అయనతో పాటు గ్రామాల్లో పర్యటించిన నాయకులు ప్రజలను కలిసి మాట్లాడగా, తమ సమస్యలను ప్రజలు నేరుగా వినిపించారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు ఉన్న నాయకులను ఎన్నుకోవాలని, కేవలం హామీలకే పరిమితం కాకుండా పనితీరు చూడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి, సర్పంచ్ అభ్యర్థులు గాయత్రి, మాణిక్యమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రచారం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.



## ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలి

# బిఆర్ఎస్ అభ్యర్థి గోరటి వెంకటేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నంది వనపర్తి గ్రామంలో ఉన్నత విద్యా, ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించడమే లక్ష్యంగా పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం అన్నారు. నంది వనపర్తి ప్రజలు తనను ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గ్రామం లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రూప్ - 1,గ్రూప్-2, సివిల్స్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి, అర్హత ఉన్న విద్యార్థులకు ఆఫీసర్లు అవ్వడానికి అన్ని ఏర్పాట్లు, వసతులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. తన గ్రామంలో కనీసం 100 మందికి పైగా గ్రూప్-1, గ్రూప్ -2 ఆఫీసర్లుగా తీర్చిదిద్దడం కోసం భగీరథ ప్రయత్నం చేస్తానని తెలిపారు. తన గ్రామీణ యువత ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడం తన లక్ష్యంగా పేర్కొన్నారు. తన గ్రామ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో తీసుకువస్తానని, గ్రామంలోనే అందుకు కావాల్సిన శిక్షణ నిర్వహణ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కుట్టు మిషన్, వస్త్రాలు, చేతిపనులు, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ ఇలా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శింపచేసే శిక్షణ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక విద్యార్థులకు సాయంత్రం వేళ రోజు ట్యూషన్ విధానం తీసుకొచ్చి, అందుకోసం ప్రత్యేక భవన నిర్మాణం, ట్యూషన్ కావాల్సిన చదువు మెటీరియల్, చదువు చెప్పేందుకు వాలంటీర్ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం, ఉద్యోగం సాధించే మార్గాలు చూపుతానని, వారికోసం ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణలు అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక కంప్యూటర్ విద్య శిక్షణ కోసం గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి నిపుణులచే శిక్షణ ఇప్పిస్తానన్నారు. హామీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చి చూపిస్తానని, సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని, గ్రామీణ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని గోరటి వెంకటేశం పేర్కొన్నారు.






# వైకల్యం శరీరానికే మేధస్సు కి కాదు సి డబ్ల్యూ సి చైర్మెన్ చింత కృష్ణ

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పట్టణ కేంద్రం. లోని రిటైడ్ విశ్రాంతి ఉద్యోగుల భవనం. లో. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ%శీ% అక్షర కిరణం స్వచ్ఛంద సేవా సొసైటీ మానసిక దివ్యా%శీ%గుల ఆశ్రమం. వారి ఆధ్వర్యం.లో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి గా సి డబ్ల్యూ సి చైర్మెన్ చింత కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మండలం నుండి ఒక గ్రూప్ గా ఏర్పడి మీ సమస్యల పరిష్కారం కొరకు అధికారులు నాయకుల సహకారంతో ముందుకుసాగలని కోరారు. ఈ కార్యక్రమం లో రిటైడ్ ఉద్యోగుల సంఘం. నుండి. యుగే%శీ%ధర్ రెడ్డి,పాండరయ్య, హన్మి రెడ్డి,రమేష్ అలాగే త్రిపురారం.అధ్యక్షులు.నారాయణ రెడ్డి. పల్లి నుండి నేతల జానయ్య. మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి..ముదిగొండ వెంకటేశ్వర్లు అమీర్ అలి ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలి మరియు అక్షర కిరణం నిర్వాహకులు. మేదరి కిరణ్ కుమార్అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం కి వచ్చిన దివ్యాంగుకి అన్నదానం చేసిన దాత: తభిత పోలీస్ దాస్ కేక్ మీనాక్షి స్వీట్ హౌజ్..మెమో%శీ%టోస్ శివ అందించారు. అక్షర కిరణం స్వచ్ఛంద సేవా సొసైటీ నుండి..6 మంది దివ్యాంగులకు.. సన్మాన%శీ% చేయడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగులు.. అక్షర కిరణం మానసిక దివ్యా%శీ%గుల ఆశ్రమం. కి 10. వేల రూపాయలుఅందించారు. అలాగే యుగంధర్ రెడ్డి,హన్మి రెడ్డి 50 కేజీల బియ్యం అందించారు. పిఏ పెద్దవూర, పిఏ పల్లి హాలియా త్రిపురారం మండలాల దివ్యాంగులు పాల్గొన్నారు అక్షర కిరణం స్వచ్ఛంధ సేవా సోసైటీ ఫౌండర్ మేదరి కిరణ్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు



# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 09, (మనసాక్షి గొంతుక) : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని పామునూరు, కోమటిగూడెం, రంగరాయగూడెం, ఇప్పగూడెం, చిల్పూర్ మండలంలోని ఫత్తేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంత మంది స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారని, వారి మోసపూరిత మాటలు నమ్మవద్దని అన్నారు. కులపోడు అని కూడా చూడకుండా దళిత బందుకు రెండు లక్షల చొప్పున తీసుకున్నాడని ఆరోపించారు. ఇక్కడ ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యేగా నేనే చేయాలని జనగామ ఎమ్మెల్యే ఇక్కడ ఏమి చేయలేడని అన్నారు. గూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తాడు అన్న చందంగా వాళ్ళు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. చిన్నపెండ్యాల నుండి ఫత్తేపూర్, గార్లగడ్డ తండా వరకు 18కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు అయిందని 6నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం ఉంటుందని త్వరలోనే మండల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేస్తే మల్కాపూర్ ను మండలంగా ఏర్పాటు చేయిస్తానని మాత్రమే చెప్పానని అన్నారు. కొంతమంది మూరు?లు మోసగించే మాటలు మాట్లాడుతున్నారని అలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే చెప్పుతో కొట్టండని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పున్నకైలాష్ నేత కి అనుముల మండల పద్మశాలి సంఘం సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంనల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా పున్నా కైలాష్ నేత ఎన్నికైనందున అనుముల మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కుకుడాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామిని సుధాకర్, గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య ఈరోజు నల్లగొండలో జిల్లా అధ్యక్షునికి అనుముల పద్మ సంఘం ద్వారా పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొని అభినందించారు



## గ్రామానికి సేవచేస్తా ఆశీర్వదించండి

ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించండిఅభివృద్ధిలో మార్పుతీసుకొద్దాం.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ గొల్లపెల్లి మండలం రంగదముని పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో జెల్ల అఖిల,అనిల్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన జెల్ల అఖిల,అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ది చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను నాకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే నేను గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. రంగదమునిపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించాలని జెల్ల అఖిల అనిల్ కుమార్ వేడుకున్నారు.



## నంది వనపర్తి లో ఘనంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలం పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నందీశ్వర ఆలయ సమీపంలో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ ధనుంజయ ముదిరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మెట్టు అయ్యప్ప స్వామి ఇరుముడి, మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ ముదిరాజ్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారులు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలను పాటిస్తూ,అనునిత్యం అయ్యప్ప నామస్మరణ వేడుకుంటు శబరిమల బయలుదేరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు ధనుంజయ ముదిరాజ్ గురుస్వామి, శ్రీశైలం యాదవ్ భజన బృందం, నూకం. కృష్ణ కుమార్ ముదిరాజ్ గురుస్వామి, పల్లెవాడ. మహేష్ గురు స్వామి, సామ లవ కుమార్ ముదిరాజ్ గురుస్వామి, పోలోజు వీరబోజా చారి గదా స్వామి, నూకం చింటూ ముదిరాజ్ గదా స్వామి, కొయ్యడ. నవీన్ కుమార్ గంట స్వామి, కాళ్ల చరణ్ గంట స్వామి, గుణమోని. నాగరాజ్ ముదిరాజ్ కత్తి స్వామి, కంబాల పల్లి. శ్రీకాంత్ రెడ్డి కన్నె స్వామి, యారం. నవీన్ ముదిరాజ్ కన్నె స్వామి, నంది వనపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరేటి వెంకటేశం, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామగుండం కార్పొరేషన్ ఎస్సీ సెల్

### ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకరన్న ఆధ్వర్యంలో

### ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

ఫెర్టిలైజర్ సిటీ. మన సాక్షి గొంతుక ఎల్కలపల్లిగేటు.తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ, పుట్టినరోజు మరియు రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్, మహంకాళి స్వామి, వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్ల శ్రీనివాస్,కందుల సతీష్, మానాల ప్రభాకర్, మహమ్మద్ గౌస్,దెబ్బెడ మల్లేష్,బండ రమేష్ రెడ్డి, కొయ్యడ రవి , సందవేణి సతీష్,పున్నం కుమార్, చిలగాని రవీందర్, డి మల్లేష్,బండారి శంకరయ్య, కొడముంజ కృష్ణ, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



### ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నంది వనపర్తి గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తెల్గమల్ల రవీందర్ అన్నారు. గ్రామ ప్రజలంతా తనను ఆశీర్వదించి బ్యాటు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, యువతకు ప్లే గ్రౌండ్ వంటి అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి తాను ముందుంటానని తెలిపారు. గ్రామ ప్రజలంతా ఆలోచించి మీ అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుపై వేసి సర్పంచ్ గా గెలిపించాలని విన్నవించారు. డబ్బు, మద్యం చూసి ఓటర్లు మోసపోవద్దని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించే నన్ను గెలిపించాలని పేర్కొన్నారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నడిపేలా తాను పనిచేస్తానని తెలియజేశారు.



## గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

కత్తెర గుర్తుపైఓటేసి గెలిపించండి: సర్పంచ్అభ్యర్థి తోటకూరి లక్ష్మణరావు:

సత్తుపల్లి డిసెంబర్ 9,మన సాక్షి న్యూస్:మీ వాడిని.మీలో ఒక్కడిని.మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి. తోటకూరి లక్ష్మణరావు, పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేయడంతో పాటు, డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతాన ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులను గ్రామానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో, మీ అందరి సహాకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.



## ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఎలగందులు లక్ష్మీనారాయణ ఆశ్రమంలో 41వ డివిజన్ కార్పోరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ అద్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఆశ్రమంలో వృద్ధుల చేత కేక్ కటింగ్ చేసి,పండ్లు పంపిణి చేశారు.అనంతరం పత్రిక సమావేశంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ మాట్లాడుతు...తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత తల్లి సొనియా గాంధీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీని వాళ్ళు గుండెల్లో పెట్టుకుంటారు.60 ఏళ్ల తెలంగాణ కలను నిజం చేసిన దెవత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మంతెన సునీత,వనం వేణు,మదాసి రాములు,కలకొట్ల సుందర్,నేరెళ్ల సురేష్,పోలేపాక యాదగిరి,ఈదుల రమేష్,మహమ్మద్ సల్లవుద్దిన్,కలకోట్ల బెనర్జి,వేల్పుగొండ హరినాధ్,వేల్పుగొండ రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలే నా బలం ప్రజలే నా ధర్యం

### కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి...

జగిత్యాల జిల్లా డిసెంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం దమ్మన పేట గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని బోలిశెట్టి నరేష్ అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక మంత్రి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనకు పదేళ్ళ కాలంలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.



## రామగుండం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజ వేడుకలు

రామగుండం పట్టణం మన సాక్షి గొంతుకరామగుండం. మన అందరి ప్రియతమ నాయకులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రధాత అయినటువంటి శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు విషయంలో శ్రీమతి సోనియా గాంధీ పాత్ర మరువలేనిదని ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా భూస్థాపితం అవుతుందనే విషయం తెలిసి కూడా ఏమాత్రం భయపడకుండా తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని ఎవరు ఏ రకంగా మాట్లాడుతున్న తెలంగాణ తల్లి సోనియా గాంధీ గా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రచారంలో పాల్గొన్న గాలి కృష్ణ..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని , కేసిరెడ్డి పల్లె గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గాలి కృష్ణ ప్రచారంలో ముమ్మరంగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా గాలి కృష్ణ మాట్లాడుతూ గ్రామం లో కొన్నిచోట్ల అండర్ డ్రైనేజ్ సమస్య, రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు, కొన్ని వాడలలో మంచినీటి సమస్య ను తను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు, అవసరాలు ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న గాలి కృష్ణ, తన ఆర్ఎంపీ సేవల ద్వారా ప్రజల నాడి తెలుసుకున్న అనుభవం రాజకీయ జీవితంలో కూడా ఉపయోగపడుతుందని తెలిపారు



## గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి అని వివిఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోడుగు రేణుక కమలకర్ అన్నారు. వారికోసం వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో నల్ల నాగుల వెంకన్న ప్రచారంలో పాల్గొన్నారు. వారి కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తమ అభ్యర్ధన వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం నిత్యం మీలో కలిసి ఉన్నామని, ప్రతి కుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యను నా సమస్య భావించి మీకు చేదోడుగా ఉన్నామని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి సహాయం చేయడం కోసమైనా ముందంజలో ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికీ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా సేవలో మీకోసం పనిచేశామన్నారు.ఏలాంటి పక్షపాతానికి లోనవ్వకుండా, గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ రూపులేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని, కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.